# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయలగ వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 19 | 23.09.2025 | మంగళవారం | పేజీలు : 02



# తల్లుల సేవలో మంత్రి సీతక్క



**పాలకుర్తి వాణి, హనుమకొండ/ ములుగు :** సీఎంరి రేవంత్ రెడ్డి, మంత్రుల మేడారం పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి పంచాయితీ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క పర్యవేక్షించనున్నారు. సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి, మంత్రులు పరిశీలించనున్నారు. జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పి షభరిష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి మంత్రి సీతక్క సోమవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశం చేశారు. మేడారం జాతరలో శాశ్వత నిర్మాణాలు పనులను రేవంత్ రెడ్డి పరిశీలిస్తారని, అభివృద్ధి ప్రణాళికలో భాగంగా భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీతక్క తెలిపారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్, ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈఓ వీరస్వామి, ఏపిఓ వసంత పాల్గొన్నారు.

## మేడారంలో నేడు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు మేడారంలో పర్యటించనున్నారు. సమ్మక్క, సారలమ్మ గద్దెలను సీఎం పరిశీలించి.. వాటి అభివృద్ధి, మహాజాతర ఏర్పాట్లకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించడానికి మంత్రి సీతక్క మేడారంకు వచ్చారు.



# అమ్మవార్ల సేవలో ఎంపీ, ఎమ్మెల్యే

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి అమ్మవార్లను దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా భద్రకాళి అమ్మవారిని, వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. వేయి స్తంభాల దేవాలయంలో ఎమ్మెల్యే, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి అమ్మవారి విగ్రహా ప్రతిష్ఠలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి కృప కటాక్షాలు ప్రజలందరికీ ఉండాలని నాయిని కోరుకున్నారు. ప్రభుత్వం అమ్మవారి ఉత్సవాలకు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో లేని విధంగా దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.





# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** లింగాల ఘనపూర్ మండలం నెల్లూట్ల కే.బి.ఆర్ ఫంక్షన్ హల్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలానికి సంబందించిన 67మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 67లక్షల 07వేల 774రూపాయల విలువగల చెక్కులు, 32మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి 11లక్షల 01వేయి రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గడిచిన 15ఏళ్లలో నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి చిల్లర పనులు, చిలిపి చేష్టలతో, అవినీతి, అక్రమాలతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెడ్డ పేరును ఓ నాయకుడు తెచ్చారని ఆరోపించారు. 21 నెలలోనే 1026 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చానని, ఆ అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందు పెట్టానని అందులో ఏ ఒక్కటి తప్పుని నిరూపించిన దానికి పూర్తి బాధ్యత నాదేనని తెలిపారు. తహసీల్దార్, ఎంపీడివో, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# క్రైమ్ అదనపు డీసీపీగా బాలస్వామి

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్, ఆపరేషన్ విభాగం నూతన అదనపు డీసీపీగా జి.బాలస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల బొకే అందజేశారు. అదనపు డీసీపీ బాలస్వామి గతంలో వరంగల్ పోలీస్ కమిషరేట్ లో ట్రాఫిక్ ఏసీపీగా పనిచేశారు.





## శ్రీసోమేశ్వర ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### బాల త్రిపుర సుందరి దేవిగా చండిక అమ్మవారు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్సవాల్లో తొలి రోజున శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో చండి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం,కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు,ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్ శర్మ, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తు లు పాల్గొన్నారు.



## గుడివాడ చౌరస్తాలో కొలువైన అమ్మవారు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో గుడివాడ విగ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శ్రీ బాల త్రిపురసుందరి దేవి అలంకారంలో అమ్మవారు కొలువుదీరారు. మారం శ్రీనివాస్, చారగొండ్ల శివ దంపతులు తొలి పూజల్లో పాల్గొన్నారు.



## సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటన

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో సింగరేణి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను దసరా పండుగ సందర్భంగా కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ను ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క విలేకరుల సమావేశంలో తెలిపారు. కాగా, సింగరేణి లాభం మొత్తం రూ.2,360 కోట్లు. అందులో కార్మికుల వాటా మొత్తం రూ. 819 కోట్లు. ఒక్కో కార్మికునికి రూ.1,95,610 ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను వేరువేరుగా కలిసి పుష్పగుచ్చం అందించి ధన్యవాదాలు తెలిపారు.



## రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ ఆదేశం

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం జడ్పీటీసీ, జడ్పీ చైర్‌పర్సన్, ఎంపీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల ప్రక్రియను ఖరారు చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జడ్పీల సీఈవోలు, జిల్లా పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నేపథ్యంలోజరగనున్న ఎన్నికలకు సన్నద్ధం కావాలని, బీసీలకు కులగణన సర్వే ద్వారా 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. రిజర్వేషన్ల ఖరారు వివరాలను బయటికి వెల్లడించరాదని ఆయన ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.



## కుక్కలతో భయాందోళనలో ప్రజలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పాలకుర్తి పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. విధులు, కాలనీలతో పాటు ప్రధాన రోడ్లపై గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. నివాసాలలోకి దూసుకొస్తుండడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల బెడద నుంచి తమను కాపాడాలని పాలకుర్తి పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** పార్టీ బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని కడవెండి గ్రామంలో మర్రెడ్డి, లకావత్ తండాలో లావుద్య సోమ్లా, రాములు, దేవరుప్పులలో కారుపోతుల బిక్షయ్య, ధర్మాపురంలో రావుల కొండయ్యలు ఇటీవల మరణించగా మాజీ మంత్రి బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. జిల్లా నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, పార్టీ నాయకులు చింత రవి తదితరులు ఉన్నారు.





## నాగార్జునసాగర్‌లో వరద నీరు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:**

**◌ాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌కు వరద ప్రవాహం పెరగడంతో 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 2.57 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. ప్రస్తుతం నీటిమట్టం 587.40 అడుగులు ఉండగా, పూర్తి స్థాయి 590 అడుగులుగా ఉంది. ఇదే సమయంలో జలవిద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.**

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341